VISALAANDHRA Phone 6376 ఉదయం ● Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 90 | విజయవాడ 10—7—1967 సోమవారం | 4 పేజీలు 12 పై.

విశాలాంధ్ర చందా వివరాలు

దిన పత్రిక 12 పైసలు; ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
నెలకు	రు. 3-75	...	రు. 4-25
3 నెలలకు	రు. 11-25	...	రు. 12-75
6 నెలలకు	రు. 22-00	...	రు. 25-50
సంవత్సరానికి	రు. 44-00	...	రు. 51-00

పౌర వినియోగ సర్వీసుగా
ఆక్సిజన్ పరిశ్రమ
బీహారు ప్రభుత్వ ప్రకటన

ఆక్సిజన్, అసెటిలీన్ పరిశ్రమ రేపటి నుండి పౌర వినియోగ సర్వీసుగా పని చేస్తుందని బీహారు ఐక్య సంఘటన ప్రభుత్వం నేడొక అధికార ప్రకటనలో పేర్కొన్నది.

రాష్ట్రప్రభుత్వ దుష్టవిధానాల నిరోధనకు ఐక్య ఉద్యమం

వామపక్ష, ప్రజాతంత్ర పార్టీల, గ్రూపులతో నిర్మించాలని ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ నిర్ణయం

శాసనసభలో ప్రజాతంత్ర ప్రతిపక్షం బలహీనపడడంతో ప్రభుత్వం అహంకారంతో ప్రవర్తిస్తున్నదని స్పష్టీకరణ

['విశాలాంధ్ర' విలేకరి] హైదరాబాద్, జూలై 9

ప్రజలపై పన్నుల భారం హెచ్చిస్తూ, రిట్రెంచ్‌మెంటు వంటి ఆక్రమ, అభివృద్ధి నిరోధక చర్యలకు దిగుతూ, రాష్ట్ర ప్రజానీకంపై రాష్ట్ర ప్రభుత్వం అహంభావపూరిత ధోరణిలో సాగిస్తున్న ప్రజా వ్యతిరేక దాడులను త్రిప్పికొట్టేందుకై సర్వత్రా ఐక్యతను సాధించే నిమిత్తం ఇతర వామపక్ష పార్టీలతోనూ, ప్రజాస్వామిక ప్రతిపక్షాలతోనూ, గ్రూపులతోనూ, వ్యక్తులతోనూ ద్విపక్ష, బహుపక్ష చర్చలు ప్రారంభించాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం నిర్ణయించినదని, ప్రదేశ్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ వై. వి. కృష్ణారావు నేడిక్కడ పత్రికా గోష్ఠిలో వెల్లడించారు.

[illegible]

అత్యంత ప్రమాద భరితంగా వున్న ప్రపంచ పరిస్థితి

ఫ్రెంచి టెలివిజన్ గోష్ఠిలో కొసిగిన్ వివరణ

[illegible]

నాజర్, తదితరులతో దినేష్‌సింగ్ చర్చలు

[illegible]

కొసిగిన్‌తో సి.ఎన్. ఝా చర్చలు

[విశాలాంధ్ర విలేకరి]

[illegible]

ఫాతిమా జిన్నా మృతి

[illegible]

జపాన్‌లో 100 మంది మృతి

తుఫాన్ బీభత్సంలో 120 మంది గల్లంతు

[illegible]

అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్య

ఢిల్లీ అఖిలపక్ష సమావేశంలో ప్రతిష్ఠంభన

కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి సూచన మేరకు అశోక్ మెహతా కమిటీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ, జూలై 9

అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యపై యిక్కడ రెండు రోజులపాటు జరిగిన చర్చలలో ఎలాంటి నిర్ణయం చేయబడలేదు. కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి శ్రీ కలిత సూచన ప్రకారం అందరికి ఆమోదయోగ్యమైన విధంగా పునర్వ్యవస్థీకరణ పథకాన్ని రూపొందించడానికి ప్రణాళికామంత్రి శ్రీ అశోక్ మెహతా నాయకత్వాన ఏర్పాటు చేయబడిన ఉపసంఘానికి ఆగస్టు 31 వరకు వ్యవధి యిచ్చారు.

ఇక ఈరోజు చర్చలలో తేలిన ప్రధాన సమస్య, శ్రీ మెహతాతోపాటు 11 మంది సభ్యులుగల ఈ ఉపసంఘం ఈరోజే తన నివేదిక అందచేయవలసివుంది.

అయితే యీ ఉపసంఘంలో ముఖ్యమైన పక్షాలు, కొండ ప్రాంతం, అస్సాం మైదాన ప్రాంతం — [illegible]

[illegible]

గుంటూరులో బ్రహ్మాండమైన ప్రదర్శన

అఖిలపక్ష ఆహార కమిటీ ఆధ్వర్యాన

గుంటూరు, జూలై 9

[illegible]

నక్సల్ బరీలో పోలీసు చర్యలు

సెప్టెంబరు రెండవ వారంలో చేపట్టనున్నట్లు ప్రకటన

[illegible]

అజయ్ ముఖర్జీ కలకత్తా తిరిగి రాక

కలకత్తా, జూలై 9

[illegible]

ప్రభానికి జ్యోతిబాసు వర్ణన

[illegible]

కార్మిక సంక్షోభ భారాన్ని కార్మికవర్గంపైకి నెట్టివేయత్నం

వేతన స్తంభన ప్రతిపాదనపై ఎ. ఐ. టి. యు. సి. విమర్శ

[illegible]

మోనహోయిన కాంగ్రెసేతర ముఖ్యమంత్రులు

[illegible]

వేతన స్తంభనపై ముగ్గురు కేంద్రమంత్రులు ...

[illegible]

యు. పి. విధాన పరిషత్‌కు ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

[illegible]

తాజా వార్తలు

[illegible]

అస్సాం, ఉత్తర బెంగాల్‌లో తీవ్ర వరదలు

రైలు ప్రయాణాలకు అంతరాయం; ఇళ్ళు కూలిపోయాయి

[illegible]

ఉత్తర బెంగాల్‌లో

[illegible]

విశాలాంధ్ర

కార్యదక్షత లేని కబుర్లు!

ఢిల్లీలో జరిగిన ముఖ్య మంత్రుల సమావేశంలో ప్రధాన మంత్రి, ఆహారమంత్రి సాంప్రదాయ ప్రకారం ఉపన్యసించారు. తమ ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పడాలని రాష్ట్ర మంత్రులు విన్నవించుకున్నారు. అలాంటి అవకాశం మృగ్యమని శ్రీ మురార్జీ దేశాయ్ తొంటి చెయ్యి చూపారు. సంవత్సరాల తరబడి చెబుతున్న ప్రాకదంపుడు ఉపన్యాసాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధినేతలు తిరిగి వల్లించారు తాము వేస్తున్న కాగితపు స్కీములను అమలు జరిపేందుకు గ్యారంటీగాని, కార్యదక్షతగాని వారి ప్రవర్తనలో ద్యోతకం కాలేదు

ఆహార స్వయం సమృద్ధిని సాధించేందుకు, వ్యవసాయోత్పత్తులను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం సూచించిన స్కీము పునాదిలేని పేక మేడ వంటిదని లోగడనే నిరూపించాము. ముఖ్య మంత్రుల సమావేశం 1971 నాటికి 12 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను, ఈ సంవత్సరం 10 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలను పండించాలని తమ గమ్యంగా నిర్ణయించింది.

ఒక ఏడాదిలో 20-25 శాతం ఆహారధాన్య వుత్పత్తిని పెంచడం సాధ్యంకాదు. అలాగే నాలుగేళ్ళలో 50 శాతం పెంచడం కూడా సులభం కాదు బడా భూస్వాముల నిరంకుశ పెత్తందారీ తనాన్ని బద్దలుకొట్టి, దున్నేవారికి సేద్యపు హక్కును గ్యారంటీ చేసే భూసంస్కరణలను అమలు జరిపితేగాని నేడు వ్యవసాయ రంగంలో వున్న సంక్షోభం తొలగదు. అందుకు కృషి జరుగుతుందనే గ్యారంటీ ఢిల్లీ సమావేశ నిర్ణయాలలో ఈషణ్మాత్రం కూడ లేదు అందుచేత పై లక్ష్యాలు కేవలం పగటి కలలుగానే వుండిపోతాయనడంలో సందేహం లేదు

కాగా, గొట్టపు బావులను హెచ్చుగా త్రవ్వి భూగర్భ నీటి వనరులను, మైనర్ ఇరిగేషన్ స్కీములను వినియోగించుట ద్వారాను, అధికంగా పండే కొత్త వంగడాలు పండించడానికి రైతులను ప్రోత్సహించడం ద్వారానూ, రైతాంగానికి 100 కోట్లు అదనపు ఋణసౌకర్యం అందించుటద్వారాను పై లక్ష్యాలను సాధించాలన్న పాత పాటనే తిరిగి వల్లించారు. ఏళ్ళ తరబడిగా చెబుతున్న ఈ కబుర్లు ఎందుకు ఆచరణలో ఫలించలేదో విమర్శనాత్మక దృష్టితో చర్చించగల ధైర్యంగాని, నిజాయితీగాని సమావేశంలో మచ్చుకైనా కన్పించలేదు

ఉద్యోగుల వేతనాలవిషయంలో గజేంద్రగాడ్కర్ సూచనలను అమలు జరిపేందుకు తమకు ఆర్థిక స్తోమతు లేదని రాష్ట్ర ముఖ్య మంత్రులు వాదించారు. అదనపు ఖర్చును కేంద్రప్రభుత్వం భరించాలన్న రాష్ట్రాల వాదనను ఆర్థిక మంత్రి మురార్జీదేశాయ్ నిరాకరించుటేగాక, పాక్-చైనాల దురాక్రమణప్రమాదంవల్ల రక్షణ ఖర్చులను తగ్గించడం అసాధ్యమని తమ గోడు చెప్పుకున్నారు. అందుచేత ఆ సమస్య యథాప్రకారం అపరిష్కృతంగా వుండిపోయింది

వేతనాలను పెంచడం తమకు అసాధ్యం కాబట్టి, ధరలను లాభాలను వేతనాలను స్తంభింపజేయాలని మరొక సూచనను రాష్ట్ర మంత్రులు చేశారు ఆహార సబ్సిడీలకు కేంద్రప్రభుత్వం చెస్తున్న 118 కోట్ల ఖర్చును తగ్గించి, రాష్ట్రాలు వ్యవసాయోత్పత్తిని పెంచేందుకు తోడ్పడాలని కూడ రాష్ట్ర ప్రతినిధులు సూచించారు

ఈ రెండు సూచనలు పరస్పర విరుద్ధమైనవి. కేంద్రమిస్తున్న సబ్సిడీలను రద్దుచేస్తే ఆహార ధాన్యాల ధరలు మరింత పెరుగుతాయి ధరలనుస్తంభింప చేయడం ద్వారా వేతనాలను పెంచాల్సిన అవశ్యకత లేకుండా చేయమని అర్థించిన రాష్ట్ర అధినేతలే ఈ వాదన చేయడంలో అర్థం కన్పించదు డిబేటింగ్ సొసైటీలోవలే వాదన ప్రతివాదనలేగాని దేశాన్ని, ప్రజలను ఎదుర్కొంటున్న క్లిష్ట సమస్యలను సాకల్యంగా పరిశీలించే విజ్ఞత శూన్యం.

జీవితావసర వస్తువుల ధరలను పెంచేవారిని, దొంగ వ్యాపారం చేసేవారిని కఠినంగా శిక్షించేందుకు కొత్త శాసనం చేస్తామని కేంద్ర ప్రభుత్వం తరపున ఆహారమంత్రి వాగ్దానం చేశారు అంతేగాని ధరలను లాభాలను స్తంభింప చేసేందుకు తామెలాంటి చర్యలను అమలు జరుపుతారో ఎవరూ నిర్దిష్ట సూచనలు చేయలేదు

1962 లో భారతదేశంపై చైనా దురాక్రమణ సందర్భంలో కార్మికులు - యజమానులు - ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరిగిన సంప్రతింపుల్లో దేశ క్షేమం దృష్టితో ధరలను, లాభాలను, వేతనాలను పెరగకుండా అరికట్టాలన్న ప్రతిపాదన వచ్చింది కాని ఆచరణలో జీవితావసర వస్తువుల ధరలను గుత్త వ్యాపారులు విపరీతంగా పెంచుతున్నా, మిల్లు యజమానులు బడా పెట్టుబడిదారులు విపరీతంగా లాభాలనుగుంజుతున్నా, ప్రభుత్వం నోరు మెదపలేదు అలాగే, రూపాయి మారకం విలువ తగ్గించినపుడు, దేశీయ సరకుల ధరలు పెరగనివ్వమని ప్రధాని ఇందిరా గాంధి చేసిన వాగ్దానం కూడ గాలి కెగిరిపోయింది ఈ నాలుగేళ్లలో చుక్కలంటిన ధరలే అందుకు ప్రత్యక్ష నిదర్శన.

అందుచేత ధరలను, లాభాలను వేతనాలను స్తంభింప చేయాలనే సూచన ఈ ప్రభుత్వం నిజాయితీగా అమలు జరుపుతుందనే విశ్వాసం ప్రజలెవ్వరికీ లేదు. పాలక పక్షానికి ఆప్తులైన భూస్వాములు, గుత్త వ్యాపారులు ధరలను పెంచడానికి, బడా పెట్టుబడి దారులు అధిక లాభాలను గుంజడానికి అస్కారమిస్తూ, వేతనాలను మాత్రం స్తంభింప చేస్తామంటే కార్మికులు, ఉద్యోగులు సహించరు

అలాంటి దుష్ట ప్రయత్నాన్ని ఓడించడానికి ప్రజాస్వామ్య శక్తులన్నీ కలసి పనిచేయడం ధర్మం కాబట్టి ఢిల్లీ సమావేశానంతరం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించబోయే విధానాలనుజాగ్రత్తగా కనిపెట్టి వుండడం అవసరం.

ప్రజా ఐక్యాన్ని సమీకరించేందుకు కృషిని ప్రారంభించడం ప్రజాస్వామ్య పక్షాలన్నీ తక్షణ కర్తవ్యంగా పరిగణించాలి.

డాక్టర్ రాధాకృష్ణ చిత్రంతో కొత్త తపాలా బిళ్ల

వచ్చే సెప్టెంబర్‌లో విడుదల

న్యూఢిల్లీ, జూలై 8

మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రంతో ఒక ప్రత్యేక తపాలా బిళ్ళను ఈ సంవత్సరం సెప్టెంబర్ [illegible] విడుదల చేయాలని భారత ప్రభుత్వ తపాలాశాఖ [illegible] యించింది

డాక్టర్ రాధాకృష్ణ జన్మదినోత్సవం, సెప్టెంబర్ 5న [illegible] తపాలా బిళ్ళ విడుదల చేస్తారు.

నక్సల్‌బరీ ఘటనపై పెకింగ్ వ్యాఖ్యపట్ల సుందరయ్య వైఖరి

తిరువనంతపురం, జూలై 8

నక్సల్‌బరీ ఘటనలకు సంబంధించిన వార్తలను ప్రసారిస్తూ 'పెకింగ్ రేడియో' ఏమైనా చెప్పనీయండి - వారికి పరిస్థితులు తెలియవు. నక్సల్‌బరీ పోరాట పరిస్థితులను గురించి ఆ పోరాటాన్ని ఎలా నిర్వహించాలనే అంశాన్ని గురించి చెప్పవలసింది మా పార్టీ, పెకింగ్ రేడియో వ్యాఖ్యతో మా కెట్టి సంబంధంలేదు అని అతివాద మార్క్సిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సుందరయ్య నేడిక్కడ ఒక విలేకరుల సభలో మాట్లాడుతూ అన్నారు.

[illegible]

ప్రభుత్వరంగంలో పరిశ్రమల స్థాపనకు డి. ఎం. కె. ప్రభుత్వ దృఢ సంకల్పం: శాసనసభలో శ్రీ అన్నాదురై వివరణ

మద్రాసు, జూలై 8

రాష్ట్రంలో కొత్తగా నెలకొల్పే పరిశ్రమలను సాధ్యమైనంతమేరకు ప్రభుత్వ రంగంలో నిర్మిస్తామని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ సి. ఎన్. అన్నాదురై నేడిక్కడ శాసనసభలో ప్రకటించారు.

తమిళనాడులోని డి. ఎమ్. కె. ప్రభుత్వ పారిశ్రామిక విధానంలోని ముఖ్యాంశాలలో ఇది ఒకటని ఆయన చెప్పారు. మిగతా మూడు అంశాలు:

1. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలోని దిగజారుడు పద్ధతిని అరికట్టి, అధిగమించడం.
2. పారిశ్రామిక శాంతి నెలకొల్పటం.
3. పరిశ్రమల వల్ల వచ్చే ఆదాయాలు ప్రజల సంక్షేమానికి వినియోగపడేలా చూడటం.

[illegible]

ముతావారీ పద్ధతిని రద్దు పరచలేము

రాష్ట్ర శాసనసభలో రెవెన్యూమంత్రి సమాధానం

హైదరాబాద్, జూలై 8

తెలంగాణా ప్రాంతంలో చాలా కాలం క్రితమే ముతావారీ పద్ధతిని రద్దుచేశామనడం వాస్తవం కాదని నిన్న శాసనసభలో శ్రీ [illegible] అడిగిన ప్రశ్నకు సమాధానంగా రెవెన్యూ మంత్రి చెప్పారు.

[illegible]

ఈ యేడాది నీటి తీరువా మినహాయింపు

సాగర్ నీటిని వాడుకునే రైతులకు

హైదరాబాద్, జూలై 8

నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద ఈ సంవత్సరం నీటి సరఫరా సదుపాయాలను వినియోగించుకొనే రైతులనుండి నీటి తీరువా వసూలు చేయబడదని రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నిన్న రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు

భూమిక్రింద ప్రాంతాల ప్రజలు ప్రతిపాదనను శ్రీ రాజు పై విధంగా చెప్పారు.

మెట్ట పంటలు, మాగాణి పంటలు అనే విచక్షణ లేకుండా సాగర్ నీటి సౌకర్యాన్ని వాడుకునే భూములన్నింటికీ ఈ రాయితీ ఇవ్వబడుతుంది.

గత డిసెంబరు వరకు [illegible]

[illegible]

దేశరక్షణ యోధునిపట్ల కృతజ్ఞత

కరీమ్‌నగర్ మున్సిపాలిటీపై రాష్ట్రప్రభుత్వ 'అభియోగం'

హైదరాబాద్, జూలై 8

ప్రతిపక్షం చేస్తున్న కరీంనగర్ పట్టణ మున్సిపాలిటీని రద్దుచేసేందుకు "అక్రమాలు" అంటూ రాష్ట్ర ప్రభుత్వం చూపిన కారణాల్లో ఒకటి ముందుగా తన అనుమతి తీసుకోకుండా, ఒక నగర వీధికి భారత పాక్ సంఘర్షణలో మృతిచెందిన కెప్టెన్ రఘురంజనరావు పేరు పెట్టడం స్మృత [illegible] చిత్రపటాన్ని ఆవిష్కరించేందుకు ఆ మున్సిపాలిటీ వెయ్యి రూపాయలు ఖర్చు చేసిందట. ఈ మున్సిపాలిటీ తన ఆదాయాన్ని పెంచుకొనేందుకు ఆస్తి పన్నుల్ని పెంచడానికి ప్రయత్నించిందని మరో అభియోగం.

బడ్జెట్ కేటాయింపు లేకుండానే, ఈ మున్సిపాలిటీ వారు ఒక స్థానిక స్కూల్‌లో మధ్యాహ్న భోజనాల సప్లయికి [illegible] వేల రూపాయలు మంజూరు చేశారు. నగరాభివృద్ధి కోసం ఉద్దేశించిన పథకం [illegible] కొంత మొత్తం తీసి కల్వర్టులాంటివి కొన్ని నిర్మించారు. ఈ మున్సిపాలిటీ సూపర్ సెషన్‌కి అలవాటుపడిపోయిందనేది కూడా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన మరో అభియోగం.

ఈ సమాచారం నిన్న రాష్ట్ర శాసన సభలో వెల్లడించబడింది.

అప్పు కులకు మందులు, ఆహారం సరఫరాకు 10 శాతం కోత వర్తించదు

హైదరాబాద్, జూలై 8

సాధారణ వ్యయంలో 10 శాతం కోత ప్రభుత్వ ఆసుపత్రుల మందులు, ఆహారం సరఫరా చేయుటకు వర్తించదని రాష్ట్ర ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న రాష్ట్ర శాసనసభలో హామీ యిచ్చారు.

వ్యయంలో పొదుపు చేయాలన్న సాధారణ ఆదేశ ప్రకారం రోగులకు మందులు, ఆహారం తప్పనిసరి ఇవ్వాలని ఇటీవల ఏర్పడిన భావాన్ని తొలగించాలని తాము కోరుకుంటున్నామన్నారు.

తప్పనిసరిగా అవసరమయినప్పుడే మితంగా మందులను వాడుతని అభ్యర్థం, సిద్ధపర్చిన అధికారులకు ఆదేశాలు ఇవ్వబడ్డాయన్నారు.

ఒకటి రెండు రోజుల పాటు ఎర్ర మంజిల్ టి. బి. ఆస్పత్రి రోగులకు అన్నం సరఫరా చేయబడి లేకపోవడానికి కారణం బియ్యం సరఫరా కొరవడినందువల్లనే నని ఆయన స్పష్టీకరించారు.

అబ్కారీ మద్యపాన నిషేధశాఖ వసూలు

హైదరాబాద్, జూలై 8

1967-68 సంవత్సరానికి 1,11,97,000 రూపాయలు అబ్కారీ, మద్య నిషేధశాఖ వసూలు మద్య నిషేధశాఖ మంత్రి శ్రీ వెంగళ్ సత్యనారాయణరావు ఈ రోజు శాసనసభలో ప్రవేశపెట్టారు [illegible] 1 00 48 9 7 8 0 రూపాయలు అని [illegible] గత సంవత్సరముకంటే యీ సంవత్సరము ఆదాయములో పెరుగుదల 12172140 అని తెలిపారు

1966 అక్టోబరు ఆరంభము నాటికి 4.16 కోట్ల రూపాయలు బాకీలు వున్నాయి. 1966 అక్టోబరు నుండి 1967 ఏప్రిల్ వరకు [illegible]

[illegible]

జి.ఎస్. రాజు కై సెన్సూరు

[illegible]

ఉత్తర వియత్నాం వైఖరిలో మార్పు?

లార్డ్ బ్రాక్వే వివరణ

లండన్, జూలై 8

స్టాక్‌హోమ్‌లో జరిగిన 'వియత్నామ్ శాంతి' మహాసభలో ఉత్తరవియత్నామ్ ప్రతినిధులు, దక్షిణ వియత్నాం జాతీయ విమోచన సంఘ ప్రతినిధులు వియత్నామ్ సమస్య పరిష్కారానికి మూడు షరతులు సూచించారని బ్రిటిష్ ప్రతినిధి లార్డ్ బ్రాక్వే నేడిక్కడ వెల్లడించారు.

స్టాక్‌హోమ్ మహాసభనుండి తిరిగివచ్చిన బ్రాక్వే మూడు ఆ షరతులను ఇలా పేర్కొన్నారు.

1. ఉత్తర వియత్నాముపై అమెరికా బాంబుదాడులను బేషరతుగా నిలుపుచేయాలి.
2. శాంతి చర్చలకు దక్షిణవియత్నామ్ విమోచనసంఘటన ప్రతినిధులను ఆహ్వానించాలి.
3. జెనీవా ఒప్పందాలలోని నిబంధనల ప్రకారం శాంతి ఒప్పందం కుదుర్చుకోవాలి.

ఈ మూడు షరతులను ఉత్తర వియత్నామ్ ప్రభుత్వ ప్రతినిధి [illegible] జాతీయ విమోచనసంఘటన ప్రతినిధి [illegible] మహాసభ ముందుంచారని ఆయన తెలిపారు.

దీనినిబట్టి, వియత్నామ్ శాంతి చర్చలు ప్రారంభంకావడానికి ముందే అమెరికా బలాలు వియత్నాము నుండి వైదొలగాలన్న తమ పూర్వ వాదనను ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం దక్షిణ వియత్నామ్ జాతీయ విమోచన సంఘటన వదులుకొన్నట్లు తేలుతున్నదని, ఈ విషయాన్ని తాను అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తోను, బ్రిటిష్ విదేశాంగ మంత్రితోను చర్చించగలనని లార్డ్ బ్రాక్వే వివరించారు.

చైనా విద్రోహ చర్యలపై జకార్తా పత్రిక హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 8

చైనా విద్రోహ పూరిత చర్యలను ఎదుర్కొంటున్న దేశాలు మరింత జాగరూకతతో మెలగవలసిన సమయం ఇది. అతి త్వరలోనో, కొద్దికాలం తర్వాతనో చైనా విద్రోహ పూరిత కార్యకలాపాలు ఆయా దేశాల్లో సంఘర్షణలను రెచ్చగొట్టవచ్చునని ఇండొనీషియా దినపత్రిక జకార్తా మెయిల్ హెచ్చరించింది.

చైనా విద్రోహపూరిత చర్యలకు ప్రతిగా పెక్కు ఆసియా దేశాల రాజధానుల్లో చైనా వ్యతిరేక ఘర్షణలు జరుగుతున్నాయని ఆ పత్రిక వ్రాసింది.

జకార్తాతోపాటు బర్మా రాజధానీ నగరమైన రంగూన్‌లోనూ, భారత రాజధానీ నగరమైన ఢిల్లీలోనూ చైనా వ్యతిరేకత విజృంభించిందని పేర్కొంటూ, దీనినిబట్టి కొందరు విమర్శిస్తున్నట్లు జాతి విద్వేషంతో జకార్తాలో చైనా వ్యతిరేకత ప్రబలిందనేది వాస్తవం కాదని, అర్థం చేసుకొనవచ్చునని ఆ పత్రిక వ్రాసింది.

ఆ పత్రిక ఇంకా ఇలా పేర్కొన్నది:

"ఇప్పుడు బర్మా వంతు వచ్చింది, చైనాతో సత్సంబంధాలు కల్గివున్నప్పటికీ పాకిస్తాన్ వంతు రేపే వస్తుందేమో ఎవరికి తెలుసు. ఆ తర్వాత సింహళం వంతు.

మావో తరహా వ్యక్తులను విశ్వసించటం నష్టం. వారితో స్నేహసంబంధం అర్థం వారి పలుకుబడికి సైద్ధాంతిక ప్రచారానికి లొంగేందుకు అవకాశాలను కల్పించటమే.

కమ్యూనిస్టు శిబిరానికి చెందిన, చైనాను బలపరుస్తూ వచ్చిన సోవియట్ యూనియన్‌ను ఇప్పుడు చైనా తన శత్రువులలో ప్రథమునిగా పరిగణిస్తున్నది. ఇండొనీషియాను తన సహచరునిగా పేర్కొన్న చైనా ఇప్పుడు ఇండొనీషియాను ఖండించని రోజేలేదు. చైనావారి దృష్టిలో స్నేహమంటే ఇదే' అని ఆ పత్రిక వ్రాసింది.

కలకత్తాలోని వైద్యకళాశాల ప్రభుత్వ స్వాధీనం

శాసనసభలో బిల్లు ఆమోదం

కలకత్తా, జూలై 8

కలకత్తాలోని నేషనల్ మెడికల్ కళాశాల, దానికి అనుబంధింపబడివున్న ఆస్పత్రులను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు అధికారం కల్పించే బిల్లును పశ్చిమ బెంగాల్ శాసనసభ నేడు ఆమోదించింది. ఈ కళాశాల, ఆస్పత్రుల యాజమాన్యం, నిర్వహణ ప్రభుత్వాధికారం 10 సంవత్సరాలపాటు ఉండేందుకు ఈ బిల్లు అవకాశం కల్పిస్తుంది.

రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ నానిభట్టాచార్య బిల్లును ప్రవేశపెడుతూ, వాస్తవ ప్రణాళికా కాలంలో ప్రైవేట్ ఇన్ని కళాశాలల నిర్మించి స్వాధీనం చేసుకోవలసిందిగా కేంద్ర ప్రభుత్వం సలహా యిచ్చిందని, పశ్చిమ బెంగాల్ ప్రయివేటు యాజమాన్యాల నిర్వహించబడుతున్న కళాశాల ఇది ఒక్కటేనని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులు సమ్మె చేశారు. ఒక సజీవ మేనేజి మెంటు కమిటీలు [illegible] దివాలా తీసే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకోవలసివచ్చిందని వివరించారు.

పూరీ జిల్లాలో ఆకలి చావు

భువనేశ్వర్, జూలై 8

[illegible] 40 సంవత్సరాల వయస్సుగల [illegible] మరణించింది.

వ్యాఖ్యలు-విమర్శలు

స్థానిక స్వపరిపాలనకు కాంగ్రెస్ ప్రభుత్వ గొడ్డలిపెట్టు

[illegible]

ఇజ్రాయిల్ విస్తరణ కాంక్షకు నిదర్శనం

సూయజ్ ప్రాంతంలో ప్రారంభించిన ఘర్షణలపై భద్రతా సంఘంలో ఈజిప్టు ప్రతినిధి విమర్శ

ఐరాస జూలై 8

పశ్చిమాసియాలో శాంతిని భగ్నపర్చాలని చూస్తున్న పశ్చిమరాజ్యాల ప్రోద్బలంతో ఇజ్రాయిల్ తన దురాక్రమణ విస్తరణ విధానాలను నేటికీ అమలు జరుపుతున్నదని భద్రతా సంఘంలో ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి మహమ్మద్ అవాద్ ఎల్‌కోనీ నేడు హెచ్చరించారు.

సూయజ్ కాలువ తూర్పు గట్టున ఫువాద్ ప్రాంతంలో ఇజ్రాయిల్ నేటి ఉదయం ప్రారంభించిన దాడులు, ఆకాశ సంఘర్షణలు కొన్ని రాజ్యాల ప్రోద్బలంతో రూపొందించిన సమగ్ర దురాక్రమణ పథకంలో ఒక భాగమని ఆయన వివరించారు.

హాంగ్‌కాంగ్‌లో పోలీసుల మృతి

హాంగ్‌కాంగ్, జూలై 8

ప్రదేశ్ కమ్యూనిస్టు కార్యవర్గ నిర్ణయం

[1 వ పేజీ తరువాయి]

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యవర్గం హైదరాబాదులో జూలై 4 నుండి 6 వ తేదీ వరకు శ్రీ అల్లూరి వెంకటరామరాజు అధ్యక్షతన సమావేశమైంది.

నాన్-యూనివర్సిటీ ఫీజును 50 శాతం తగ్గించేందుకు శ్రీ డి. యస్. రెడ్డి అంగీకారం

హైదరాబాద్, జూలై 8

నాన్ యూనివర్సిటీ ఫీజును రు 12 తగ్గించ దానికి ఉస్మానియా విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ డి ఎస్ రెడ్డి అంగీకరించారు.

అస్సాం సమస్యపై ప్రతిష్టంభన

(1 వ పేజీ తరువాయి)

గుంటూరులో ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

చైనా విద్యార్థులలో ప్రబలిన అరాచకం

షాంఘైలోని మావో ముఠా పత్రిక ఫిర్యాదు

యుద్ధ నేరాల న్యాయస్థానం లో షోంబే పై విచారణ

రేణిగుంట ఫ్యాక్టరీ వివాదం

ప్రజలపై ప్రభుత్వ దాడి

పెకింగ్‌లోని తమ దౌత్య వ్యవహర్తకు లండన్ ఆదేశం

మరొక అమెరికన్ భారీ బాంబర్ దగ్ధం

ప్రఖ్యాత బెంగాలీ చలనచిత్ర నటీమణి మృతి

మద్రాసులో 7 వేల తులాల విదేశీ బంగారం స్వాధీనం

మార్క్సిస్టు పార్టీకి విజ్ఞప్తి

విద్యార్థులు నెలకొల్పిన ప్రయివేట్ కళాశాల

భీమవరం తాలూకా టెలిఫోన్ సిబ్బందిచే ఆందోళన

కేంద్రానికి బీహార్ రెవెన్యూ మంత్రి ఇంద్రదీప్‌సిన్హా విజ్ఞప్తి

ధనా కరెన్సీ విలువ తగ్గింపు

జూలై 11 న కృష్ణా జిల్లాకు సముద్రిగా నీరు

ముఖ్యమంత్రి ప్రకటన

గురునానక్ జీవితం కాట్రుపతిచే గ్రంథ విష్కరణ

ఏలూరు ఫైనలు నిధి సేకరణ

కార్మిక ఉద్యమాలు విచ్ఛిన్నం ఎత్తుగడ

పెకింగ్ సమావేశం

నగరంలో నేటి సినిమాలు

The Great Race	

విజయవాడ ఆయుర్వేద కళాశాల సమ్మె

నిరవధికంగా కొనసాగింపు

విజయవాడ, జూలై 6

విజయవాడ ఆయుర్వేద కళాశాల విద్యార్థులు తాము రెండు నెలలుగా సాగిస్తున్న సమ్మెను నిరవధికంగా కొనసాగించాలని ఈ నెల 3వ తేదీన తీర్మానించారు.

ఈ విషయం వెల్లడిస్తూ ఆయుర్వేద కళాశాల విద్యార్థిసంఘ కార్యకర్త శ్రీ యస్. వి. రాజు ఇలా ప్రకటించారు.

విజయవాడలోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ కాలేజి విద్యార్థులు కళాశాల కనుబంధముగా తగినన్ని వసతులు గల ఆస్పత్రి, శవపరీక్ష కేంద్రములను ఏర్పరచి, ఈ కళాశాలలోని విద్యార్థులకు 'ఎ' క్లాసు రిజిస్ట్రేషన్ ఇప్పించాలని మేనేజింగ్ కమిటీవారిని, ప్రభుత్వమువారిని క్రమముగా కోరుతూవచ్చారు. పై కోరికలు నెరవేరనందున ఈ కాలేజీలో చదువుచున్న విద్యార్థులు 13.4.67 నుండి శాంతియుత సమ్మె జరుపుచున్న విషయము ఎల్లరకును విదితమే.

రెండు నెలల ఇరవది రెండు రోజుల నుండి సమ్మె జరుగుచున్ననూ, మేనేజింగ్ కమిటీవారు తగు చర్యలు కార్యాచరణరూప విద్యార్థుల కోరిక మేరకు తృప్తి కలిగించలేదు.

(ఆయుర్వేద ప్రవేశ) కోర్సును 1967 6 నుండి ప్రవేశ పెట్టుచున్నామని నూతన వర ఖాస్తులను జూలై 10వ తేదీ వరకు కోరుతూ 'పత్రిక'లో మా ప్రిన్సిపల్‌గారిచే ప్రకటించబడినది. అధికార పూర్వకముగా ఈ కాలేజీవారు బి. ఎ. యమ్. యస్. కోర్సును అనుమతిపొంది పెట్టలేదు. కాని ఇప్పటికీ పూర్వ పరిస్థితులలో ఎట్టి మార్పులు కల్పించబడలేదు. కావున ఈ కళాశాల యందు చేరగోరు విద్యార్థులు ఇందుమూలముగా ఈ కళాశాల పరిస్థితులను సమగ్రముగా అర్థముచేసుకొని చేరుదురని ఆశిస్తున్నాము.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ మాత్యులు గౌ॥ శ్రీ పి. వి. నరసింహారావు గారిని విద్యార్థి సంఘ కార్యకర్తలు రెండు పర్యాయములు కలుసుకొని, తమ సమస్యలను వివరించగా వారు త్వరలో పరిశీలించి దీనివిషయమై తగు చర్యలు తీసుకొంటామని తెలిపియున్నారు.

పై కారణములనుబట్టి మా అభ్యర్థనలను ప్రభుత్వమువారు, బోర్డువారు, మేనేజింగ్ కమిటీవారు కార్యరూపమున నెరవేర్చునంతవరకు ఈ సమ్మె నిరవధికంగా కొనసాగించుటకు విద్యార్థిసంఘమువారు 3.7.67న ఏకగ్రీవంగా తీర్మానించియున్నారు.

జూన్ 1వ తేదీన తగు సాధన సంస...

ఆపద్బాంధవుడు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి

120 సబ్సిడీ హాస్టళ్ళ మూసివేత

తనిఖీ చేయగా అవినీతి చర్యలు వెల్లడి

హైదరాబాద్, జూలై 7

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ... 115 హాస్టళ్ళను మూసివేయ చేయటం జరిగిందని తెలియవచ్చింది. 1966-67 లో ఈ హాస్టళ్ళను తనిఖీ చేయగా వాటిలో అవినీతి వివాదాలుకొనసాగుచున్నట్లు తెలియగా 1966-67 లో ఈ చర్య తీసుకోవటం జరిగిందన్నారు.

నావిలాం వాకౌట్

సాలార్‌జంగ్ మ్యూజియంపై ఆంధ్ర ప్రభుత్వం లోతక్కువ

పార్లమెంటు అంచనాల కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 7

హైదరాబాద్‌లోని 'సాలార్‌జంగ్ మ్యూజియం'ని గూర్చి పార్లమెంట్ అంచనాల కమిటీ తీవ్రఅసంతృప్తి ప్రకటించింది. మ్యూజియం భవనాల నిర్మాణానికై ఆంధ్రప్రభుత్వం ఇస్తానన్న మొత్తాన్ని ఇంకా చెల్లించకపోవటం పట్ల కమిటీ అసంతృప్తి వెల్లడించింది.

పోలీసు చర్యలో అరెస్టయిన ఖైదీలు

విడుదల విషయంలో అనవసర జాప్యం

హైదరాబాద్, జూలై 8

ఉజ్బెక్ భాషలో జూస్రీ ఫైజ్ కృతుల ప్రచురణ

బక్షీపై సత్వర చర్య

రాష్ట్ర కాంగ్రెస్ తీర్మానం

రేడియో

మంగళవారం — జూలై 11

8, 9 క్లాసులకు భౌతిక రసాయన శాస్త్రాల ఇంటిగ్రేటెడ్ సిలబస్

విజయవాడలో జరిగిన గోష్ఠిలో శ్రీ శ్రీపాద లక్ష్మీనరసింహం విమర్శ

విజయవాడ, జూలై 8

"విద్యార్థుల వయస్సు, అవగాహనలతో నిమిత్తం లేకుండా ప్రయోగాలకు తగిన సాధన సంపత్తి లేకుండా ఇంటిగ్రేటెడ్ సిలబస్ పేరిట భౌతిక, రసాయనశాస్త్రాలలో 8, 9, 10వ తరగతులకు ప్రభుత్వం నిర్ణయించిన పాఠ్యాంశాలు చాలా క్లిష్టంగా ఉన్నాయి. ఇందువలన 1966-67వ సంవత్సరం 8వ తరగతిలో ఎక్కువ శాతం విద్యార్థులు పరీక్షలలో తప్పారు.

...

(మిగతా 4వ కాలంలో)

SOVIET TEXT BOOKS

SCIENCE & TECHNOLOGY

ONLY METRIC SYSTEM USED

Popular Prices

Most of them Prescribed or Recommended by the INDO-SOVIET Text Book Board

Theoretical Physics	Kompaneyets	pp 56)	10-8
The Structure of Atoms and Molecules	Kondratyev	541	8-40
Hand book of Elementary Physics	Koshkin	214	4-25
Introduction to Physics	Kitaigorodsky	719	9-6)
Theory of Elasticity	Filonenko - Borodich	373	7-20
Quantitative Analysis	Alexeyev	491	8-40
Organic Chemistry	Pavlov and Terentyev	592	8-40
Text book of General Chemistry	Nekrasov	480	7-20
Higher Mathematics	I. Suvorov	31)	7-20
Problems in Mathematical Analysis	Demidovich	40)	7-20
General Geology	Lange	300	5-40
Reclemative Social Science	Plyusnin	393	7-2)
General Metallurgy	N. Savryukov & others	545	7-0)
Metallurgist's Hand book	A. Group of authors	224	6-5)
Fundamentals of Electrical Engineering	M. Kuznetsov	460	7-2)
Power Stations and Substations	L. Baptidanov & V. Tarasov	362	7-2)
Mine Electrician	Y. Mikheyev & Padbizovich	455	7-20
Materials for Eletrical Engineering	B. M. Tarayev	2))	5-4)
Electric Slag Welding	B. Paton	355	7-20
Heat Treatement of Metals	B. Zakharov	311	5-5)
Heat Treatement	Kamenichny	276	3-6)
Production of Ferro - Alloys	?iss	687	Z-0)
Open Hearth Practice	Bornatsky	340	7-2)
Gas Welding & Cutting	Glizamanenko	430	7-2)
Materials Handling Equipment	Rudenko	335	7-20
Building Construction Drawing	P. Barasukov	30?	6-00
Conveyers and Related Equipment	V. Dyachkov & V. Spivakovsky	375	7-2)
Structural Design of Sea Going Ships	N. Barabanov	464	7-20
Marine Power Plant	Akimov	580	3-4)
Marine Auxiliary Machinery and Systems	M. Khetagurov	493	7-2)
Mathematical Control Machines	A. Lasktov	380	7-2)
Essentials of Crystallography	Y. Flint	225	5-40
A Course of Mineralogy	A. Betekhtin	643	9-6)

POSTAGE EXTRA

Place your orders with

VISALAANDHRA PUBLISHING HOUSE, Eluru Road Centre ... Vijayawada - 2

VISALAANDHRA BOOK HOUSE, Sultan Bazar, Hyderabad.

ADMARK

తలనొప్పిగా ఉందా?

2 అనాసిన్ చప్పున తగ్గిస్తుంది

తలనొప్పిగ ఉన్నప్పుడు నరాలు బిగువుగా, ఉదాసీనంగా, అలసటగా ఉండి చిరచిరలాడుతూ, చీటికిమాటికి కోప్పడుతూ, ఉంటారు. 2 అనాసిన్ వెంటనే తీసుకోండి. అవి నాలుగు విధాలుగ ఎంతవేగంగా పనిచేస్తాయో చూడండి:

1. అనాసిన్ తలనొప్పిని తగ్గిస్తుంది — చప్పున
2. అనాసిన్ అలసటను తీసివేస్తుంది — చప్పున
3. అనాసిన్ ఉదాసీనతను పారదోలుతుంది — చప్పున
4. అనాసిన్ నరాల బిగువును సడలిస్తుంది — చప్పున

ఇందుకు కారణం, డాక్టరిచ్చిన ప్రిస్క్రిప్షనువలె అనాసిన్‌లో ఔషధాలు కలిసి ఉన్నాయి. భారతదేశంలో ఇతర బాధోపశమనకారులకన్నా అనాసిన్‌నే ప్రజలు ఎక్కువ వాడుతున్నారంటే అందులో ఆశ్చర్యపడవలసింది యేమిలేదు.

ఈసారి తలనొప్పిగ ఉంటే, అనాసిన్ తీసుకోండి. అనాసిన్ జలుబు, ఫ్లూ, పంటినొప్పి, ఒళ్ళునొప్పులనుండి నివారణనిస్తుంది.

అనాసిన్ ఎప్పుడు దగ్గర ఉంచుకోండి.

అనాసిన్ కావాలని పట్టుపట్టండి.

అనాసిన్

చాలా మంచిది ఎందుకంటే, అది 4 విధాలుగ పనిచేస్తుంది

Registered users: GEOFFREY MANNERS & COMPANY LIMITED